క్లుప్తంగా

వైభవంగా మద్దిలేటి నరసింహస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

బేతంచెర్ల: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం శివారులో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో కార్తీక మాస ద్వాదశి శుక్రవారం సందర్భంగా భూనీలా సమేత శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు ఆధ్వర్యంలో వేదపండితులు జ్వాలా చక్రవర్తి శర్మ, కల్యాణ చక్రవర్తి స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతితో పాటు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు.

వేగంగా పార్కు నిర్మాణ పనులు



ఆర్అండ్‌బీ అతిథి గృహం ముందు ఏర్పాటు చేసిన పార్కు

ప్యాపిలి: స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు పనులు వేగంగా సాగుతున్నాయి. ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆధునీకరణకు ఆర్అండ్‌బీ ఫండ్స్ రూ. 64 లక్షలు, పార్కు అభివృద్ధి కోసం కుడా ద్వారా రూ. 40 లక్షలను ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంజూరు చేశారు. పార్కులో ఏర్పాటు చేసిన పచ్చిక, రకరకాల మొక్కలు ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తున్నాయి. ఇంకా జిమ్ పరికరాలు, చిన్న పిల్లలు ఆడుకునే పరికరాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

దుర్గా దేవికి ప్రత్యేక పూజలు



డోన్ టౌన్ : పట్టణంలోని పాతబస్టాండ్‌లో వెలసిన శ్రీకనక దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి అర్చనలు, కుంకుమార్చన, మంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజల్లో దుర్గాదేవి మాలాధారులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవసరం మేరకే మందులు వాడాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ప్యాపిలి: అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అవసరం మేరకే యాంటిబయోటిక్స్ వాడాలని వైద్యాధికారులు వాణిశ్రీ, నితీశ్ తెలిపారు. మండలంలోని ఎర్రగుంట్లపల్లి గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 45 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యాంటిబయాటిక్ మందులు అవసరాన్ని మించి వాడితే తర్వాత సాధారణ మందులు పని చేయవన్నారు. వైద్యుల సలహా మేరకే మందులను వాడాలని సూచించారు. వైద్య సిబ్బంది విజయకుమారి, గంగాదేవి, మనోహర్‌రెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను సద్వినియోగం చేసుకోండి



జూనూతలలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

అవుకు: ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని జూనూతల గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. గ్రామంలోని 103 మందికి సాధారణ వైద్య చికిత్సలు, బీపీ, డయాబెటిస్ ఉన్న 38 మంది రోగులను, 15 మంది గర్భిణులు, ఐదుగురు బాలింతలను పరిశీలించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు యమున, నవీన్ స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు, సీహెచ్ఓలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కొలిమిగుండ్ల: అంకిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సుమశ్రీ స్కూల్ గేమ్స్ పోటీలు అండర్–14 విభాగం ఖోఖో పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని పీఈటీ కంబగిరి శుక్రవారం తెలిపారు. ఇటీవల చిత్తూరు జిల్లా బంగారుపాళెంలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరగగా సుమశ్రీ ప్రతిభ చూపిందన్నారు. విద్యార్థినితో పాటు పీఈటీ కంబగిరిని ఉపాధ్యాయులు అభినందించారు.



బనగానపల్లెలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం.



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు.



బుగ్గానిపల్లెలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నగర పంచాయతీ చైర్మన్.



ముద్దవరంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

మేలు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



అవుకు-3 పరిధిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి.



మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

అవుకు: ప్రజలకు చేసిన మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ కోరారు. శుక్రవారం స్థానిక 3వ గ్రామ సచివాలయ పరిధిలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమం, అభివృద్ధిని వివరించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికి తిరిగి నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వం ద్వారా వారు పొందిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ఈఓఆర్‌డీ రామకృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ రాముడు, సర్పంచ్ మందా గుర్రమ్మ, నాయకులు చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లె : నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్య,వైద్యరంగాలకు పెద్దపీట వేసిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం-2 వద్ద సర్పంచ్ ఈసారి యల్లమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పల్లెకు పోదాం- ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలకు చెందిన ఫ్లెక్సీని ఆవిష్కరించడంతో పాటు వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, పీఎస్ చంద్రశేఖర్‌రెడ్డి వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు నాయకులు జగదీశ్వరరెడ్డి, దేవుడు, గౌండ నాగరాజు,యూనుష్ మట్టాదస్తగిరి, వార్డు సభ్యుడు సురేష్ పాల్గొన్నారు.

సంజామల: రాష్ట్రంలో ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆర్.లింగందిన్నె గ్రామ సర్పంచ్ అన్నెం దేవి,సచివాలయ కన్వీనర్ అన్నె శివరామిరెడ్డి అన్నారు.శుక్రవారం ఆర్.లింగందిన్నె సచివాలయంలో ఎంపీడీఓ నాగకుమార్ అధ్యక్షత నిర్వహించిన పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్స్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డ్‌ను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను వైఎస్సార్‌సీపీ నాయకులు ఎగురవేశారు.

డోన్ రూరల్ : నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో జరిగిందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు పేర్కొన్నారు. మండలంలోని కామగానికుంట్ల గ్రామంలో శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డితో కలిసి సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. సర్పంచ్ రాధమ్మ, నాయకులు వేమారెడ్డి, బాలు పాల్గొన్నారు.

ప్యాపిలి: అర్హతనే ప్రామాణికంగా పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మునిమడుగు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షుడు అలేబాదు బాలయ్య, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, నాయకులు భాస్కర్ నాయుడు, ప్రవీణ్, గోపాల్ పాల్గొన్నారు.

డోన్: ప్రజల జీవన స్థితిగతులు మరింత మెరుగుపడేందుకు మరోసారి రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందని మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. స్థానిక 1వ సచివాయం పరిధిలోని 32వ వార్డు గాంధీ నగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి, కౌన్సిలర్ ధారా హరినాథ్‌రెడ్డి, నాయకులు రఘురాం, కృష్ణ, స్వాతి, కమిషనర్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

బేతంచెర్ల: పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జనరంజక పాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కమిషనర్ రమేష్ బాబు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సంక్షేమ, అభివృద్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఖాజా హుసేన్, నాయకులు జశ్వంత్ రెడ్డి, డక్కి శేఖర్, మద్దయ్య, రామచంద్రుడు, రంజిత్ కుమార్, కేశాలు నాయుడు, బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రంగస్వామి పాల్గొన్నారు. అలాగే..ముద్దవరం గ్రామంలో పల్లెకు పోదాం, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం ఇన్‌చార్జి ఎంపీడీఓ దస్తగిరి బాబు, సర్పంచ్ చిన్న తిమ్మయ్య, ఉప సర్పంచ్ రాములమ్మ, ఎంపీటీసీ మధు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గ్రామస్తులకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి ద్వారా రూ.22.67 కోట్లు ఖర్చు చేశామని, వివరాలున తెలిపే బోర్డును ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్షమ్మ , ఉర్దూ అకాడమీ స్టేట్ డైరెక్టర్ ముర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ ఆవిష్కరించారు. బుగ్గన కుమార్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మునిస్వామి, తిమ్మగురుడు పాల్గొన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: విధి నిర్వహణలో అధికారులు అలసత్వం వీడి చిత్తశుద్ధితో పనిచేయాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారపాకుల నాగవేణి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు విత్తనాలు వేయలేని పరిస్థితి నెలకొనడంతో కరువు మండలంగా ప్రకటించాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మిరప సాగు చేశారని, తెగుళ్ల సోకడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు సలహాలు,సూచనలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనులు పూర్తయి చాలా రోజులు గడిచినా బిల్లులు పంపడంలో జాప్యం చేస్తున్నారని ఏపీఓ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండల మీట్‌లో సభ్యులు లేవనెత్తిన సమస్యలకు అధికారులు పరిష్కారం చూపాలని జెడ్పీ చైర్మన్ అధికారులను ఆదేశించారు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో చేపడుతున్న పనులు వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ సాయి కృష్ణ,తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, ఆర్అండ్‌బీ డీఈ సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఉయ్యాలవాడ' సేవలు చిరస్మరణీయం



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవలు చిరస్మరణీయమని మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, మోహన్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభ్యులు ప్రతాప్ రెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, రమేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

పట్టుదల, క్రమశిక్షణతోనే విజయం

బేతంచెర్ల: పట్టుదల, క్రమశిక్షణతోనే కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద ఆచారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని హనుమాన్ నగర్ జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడంపై అవగాహన కల్పించారు. సంఘం ఆధ్వర్యంలో ప్రొద్దుటూర్ పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ లాయర్ చక్రవర్తి సహకారంతో చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ

డోన్ టౌన్ : నిరుద్యోగ యువతీ యువకులకు కీట్స్ ట్రస్టు ఆధ్వర్యంలో నందిగామ (విజయవాడ)లో హెల్త్ కేర్ కౌన్సిలర్, కో ఆర్డినేటర్ కోర్సుల్లో ఉచిత వసతి,భోజన సౌకర్యాలతో శిక్షణ ఇచ్చి ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 60 రోజుల పాటు హెల్త్ కేర్,కంప్యూటర్ స్కిల్స్,స్పోకెన్ ఇంగ్లీషు,కమ్యూనికేషన్ స్కిల్స్,లైఫ్ స్కిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్ తదితర వాటిలో శిక్షణ ఇస్తామని పెర్కోన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వా రు,పీజీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు, 19 నుంచి 30 ఏళ్ళ లోపు వారు అర్హులన్నారు.

వివాహిత ఆత్మహత్య

సంజామల: మండలంలోని నొస్సం గ్రామానికి చెందిన ఓ వివాహిత ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు..గ్రామానికి చెందిన రిజ్వాన్‌తో నాలుగు సంవత్సరాల క్రితం ఫాతిమా (22)కు వివాహం జరిపించారు. శుక్రవారం ఉదయం భర్త పనికి వెళ్లాడు.మధ్యాహ్నం ఫాతిమా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం గమనించిన ఇరుగు పొరుగువారు భర్తకు సమాచారం అందించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

చీటింగ్ కేసు నమోదు

బేతంచెర్ల: పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన మరాఠి కటిక శేఖర్ బాబు ఫిర్యాదు మేరకు ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ సుబ్రహ్మణ్యం, ఆయన తమ్ముడు జగదీష్, భార్య రేణుకా దేవి పేరుపై హనుమాన్ నగర్ కాలనీకి చెందిన మరాఠి కటిక శేఖర్ ఇంటిపై దొంగ పత్రాలు సృష్టించారు. దీంతో బాధితుడు ఫిర్యాదు మేరకు ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆటో బోల్తా..ఐదుగురికి గాయాలు

డోన్ రూరల్ : మండలంలోని ఉంగరానిగుండ్ల గ్రామం వద్ద ఆటో బోల్తాపడి ఐదుగురికి స్వల్పగాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పట్టణంలోని కెయి.మాదన్న నగర్ కాలనీకి చెందిన ఐదుగురు కలిసి గుంతకల్ మండలంలోని ఎల్లార్తి దర్గాకు ఆటోలో వెళ్లి తిరిగి వస్తుండగా ఆటో బోల్తాపడింది. స్థానికులు గమనించి డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై రూరల్ పోలీసులను సంప్రదించగా తమకు సమాచారం లేదని తెలిపారు.

నేడు గ్రామ సచివాలయం ప్రారంభం

బేతంచెర్ల: దుర్గాపేట కాలనీ సమీపంలోనున్న నూతన 4వ గ్రామ సచివాలయ భవనాన్ని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం ఉదయం ప్రారంభిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు.

జయప్రదం చేయండి

బనగానపల్లె : కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, సామాన్య ప్రజలపై మోపుతున్న భారాన్ని నిరసిస్తూ ఈ నెల 27,28వ తేదీల్లో విజయవాడలో ఏపీ కార్మిక సంఘాల ఐక్యవేదిక, ఏపీ సంయుక్త కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయంతం చేయాలని నాయకులు కోరారు. శుక్రవారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పట్టణంలో విడుదల చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. సీఐటీయూ నాయకులు సుబ్బయ్య, రాజారావు, మురళీ,కరణమయ్య, ఏసేబు సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా క్యాండిల్ ఆరాధన

బనగానపల్లె రూరల్ : స్థానిక సీఎస్ఐ టౌన్ చర్చిలో శుక్రవారం సాయంత్రం క్యాండిల్ సర్వీస్ ఆరాధన సీఎస్ఐ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సీఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ ఆల్బర్ట్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగ ముందు నవంబరు నెలలో క్రైస్తవుల ప్రతి ఇంటిని సందర్శించి ప్రత్యేక ఆరాధనలు చేస్తామన్నారు. చివరి రోజు సీఎస్ఐ చర్చిలో క్యాండిల్ లైట్ సర్వీస్ ఆరాధన చేసి యేసుక్రీస్తు బోధించిన అంశాలను వినిపిస్తామని చెప్పారు. ప్రత్యేక ఆరాధన అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కొవ్వొత్తులతో చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

బనగానపల్లెలో నేడు శోభయాత్ర

బనగానపల్లె : పట్టణంలో శనివారం శోభయాత్ర నిర్వహిస్తామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ మండల కార్యదర్శి గెలగాని ఓబులరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయోధ్య పవిత్ర అక్షితలు పట్టణానికి వచ్చాయని, వాటిని కొండపేటలో గల చింతమానుమఠం వరకు శోభయాత్ర నిర్వహించి చేరుస్తామని చెప్పారు. శోభయాత్ర ఎంపీడీఓ కార్యాలయం నుంచి సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

బస్సు యాత్ర విజయవంతాన్ని జీర్ణించుకోలేకనే ఆరోపణలు



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : ఈ నెల 22వ తేదీన బనగానపల్లెలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతమవడం, యాత్రకు అన్నివర్గాల ప్రజలు నీరాజనం పలకడంతో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి జీర్ణించుకోలేక వైఎస్సార్‌సీపీపై ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బస్సుయాతకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు ముఖ్యంగా మహిళలు ఊహించని విధంగా వచ్చారన్నారు. సభ ప్రాంగణం చిన్నదిగా ఉండడంతో మహిళలు ఇబ్బందులు పడకుండా వారే స్వచ్ఛందంగా సభ ముందుకు వచ్చి రోడ్డుపై పరచిన టార్పాలిన్ పట్టపై కూర్చున్నారన్నారు. తాము వలంటీర్ల ద్వారా బలవంతంగా తరలించామని బీసీ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ఎప్పుడు కూడ వలంటీర్లను రాజకీయ పార్టీ సమావేశాలకు వినియోగించుకోదని, పథకాలు, ప్రజలకు మంచిని చెప్పేందుకు వినియోగిస్తున్నామన్నారు. మా పార్టీకి అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, పార్టీ కార్యవర్గం బలంగా ఉందని చెప్పారు. ఆయనకు గ్రామాల్లో సరైన నాయకులు,కేడర్ లేకపోవడంతో పార్టీలో పని చేసేందుకు ఉత్సాహవంతులు కావాలని, తగిన వేతనం ఇస్తామని సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చుకునే దుస్థితిలో ఉన్నారని ఎద్దేవ చేశారు. తాను నాలుగున్నరేళ్లలో నియోజకవర్గానికి రూ.1700 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు బస్సుయాత్ర సభలో చెప్పానని, అయితే రూ.3వేల కోట్లతో చేశాననట్లు చెప్పానని, వాటిని నిరూపిస్తే రాజకీ సన్యాసం చేస్తానని సవాల్ విసరడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సార్‌బీసీ ఖాళీ స్థలాల్లో పట్టాల పంపిణీని కోర్టు ద్వారా అడ్డుకోకపోతే మూడువేల మంది పేదల సొంత ఇంటి కల నేరవేరేదన్నారు. అయితే ఆయన మాత్రం జుర్రేరు వాగు పక్కలోనే ఇళ్ల కట్టుకోవచ్చు కానీ.. పేదలు ఎస్సార్‌బీసీ స్థలాల్లో ఇళ్ల కట్టుకోకూడదా.. నీకో న్యాయం, పేదకో న్యాయమా అని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో బీసీని ప్రజలు రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పిస్తారన్నారు. అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకుడు అత్తార్ జాహెద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నేడు భూమి పూజ

కొలిమిగుండ్ల: మండలంలోని కనకాద్రిపల్లెలో శనివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమి పూజ నిర్వహిస్తారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకం ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో పాటు సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేస్తారని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : పట్టణంలోని వాటర్ వర్క్స్ సబ్ స్టేషన్ పరిధిలోని హైవే ఫీడర్ కింద 11 కేవీ లైన్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంభాలపాడు హైవే సర్కిల్, తారకరామనగర్, శ్రీనివాసనగర్, టీచర్స్‌కాలనీ, వైఎస్సార్ నగర్, శ్రీరామనగర్, నెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

బేతంచెర్ల: పొదుపు మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డోన్ క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం స్థానిక వైకేపీ కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాసులు, మండల సమాఖ్య అధ్యక్షులు లక్ష్మిదేవి ఆధ్వర్యంలో పొదుపు గ్రూపుల లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్త్రీ నిధి, ఉన్నతి, సీఐఎఫ్ బ్యాంక్ లింకేజీ, రికవరీ అంశాలపై చర్చించారు. అలాగే చేయూత మహిళా మార్ట్‌లో నాణ్యమైన సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



పెద్దకొట్టాలలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.అర్హతే ప్రామాణికంగా కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. మండలంలోని గుండ్లశింగవరం గ్రామ సచివాలయ పరిధిలోని పెద్ద కొట్టాల (రాఘవరాజపురం), గోకులదిన్నె గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సొంత గ్రామాలు కావడంతో ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డిలతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పథకాల అమలు, లబ్ధి గురించి వివరించి, సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పల్లెల అభివృద్ధికి రూ. కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు.గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌లను నెలకొల్పి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారన్నారు. అనంతరం రూ.34 లక్షలతో గోకులదిన్నె గ్రామంలో ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి, హౌసింగ్, ట్రాన్స్‌కో ఏఈలు కృష్ణారెడ్డి, పక్కీరయ్య, ఏపీఓ నీఫా, ఏపీఎం విజయగోపాల్,ఉమ్మడి కర్నూలు జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, నాయకులు ఆవుల మురళీమోహన్ రెడ్డి, కసిరెడ్డి మహేశ్వరరెడ్డి, ఆవుల రమణారెడ్డి, మాదిరెడ్డి శివారెడ్డి, మునగల భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాటసాని రామ్మోహన్ రెడ్డి, ఆవుల రాజేంద్రరెడ్డి, కసిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బ్రిడ్జీలు ఏర్పాటు చేయాలి

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్, హనుమాన్ నగర్ కాలనీ వాసులు, విద్యార్థుల సౌకార్యర్థం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి,డీటీ సత్యదీప్‌కు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. చలం రెడ్డి మాట్లాడుతూ సంజీవనగర్, హనుమాన్ నగర్ కాలనీ వాసులు రైల్వే ట్రాక్ దాటి పట్టణంలోకి వచ్చేటప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రమాదాల నివారణకు వంతెనలు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలకు కంప్యూటర్, కుర్చీల విరాళం

ప్యాపిలి: మండలంలోని రాచర్ల ఉన్నత పాఠశాలకు 2000–01 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం కంప్యూటర్, కుర్చీలు, టేబుల్ తదితర వస్తువులను విరాళంగా ఇచ్చారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లోక్‌నాథ్ రెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి తదితరులు రూ. 30 వేల విలువజేసే కంప్యూటర్‌ను సర్పంచ్ ఆసియా బేగం, హెచ్ఎం ఉమాదేవి, పీఎంసీ చైర్మన్ ధనుంజయరెడ్డికి అందజేశారు. అదే బ్యాచ్‌కు చెందిన ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కంబగిరి స్వామి, రాజారెడ్డి తదితరులు 20 కుర్చీలు, ఒక టేబుల్ అందజేశారు. ఉపాధ్యాయులు దాతలను అభినందించారు.

పుట్ట పెద్దమ్మకు ప్రత్యేక పూజలు

బేతంచెర్ల: బనగానపల్లెకు వెల్లే రహదారిలో వెలసిన పుట్ట పెద్దమ్మకు కార్తీక శుక్రవారంను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు. అలాగే..పట్టణంలోని అమ్మవారిశాల్లో వాసవీ మాతకు, సిమెంట్‌నగర్ గ్రామ సమీపంలో వెలసిన సుంకులా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
డోన్, బనగానపల్లె
90100 55532 (డోన్)
99122 20581 (బనగానపల్లె)
Office mail : sakshiknladvt@gmail.com